




# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 37

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 13 జూన్ 2025


# 67 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం'

- గత ప్రభుత్వం కంటే 24.65 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం
- రూ.10,091 కోట్లు ఖర్చు.. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తాం.
- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు చేస్తున్నాం
- సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం
- రౌడీ మూకతో పొదిలి వెళ్లి జగన్ రౌడీయిజం చేశారు
- రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు
- ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
- నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు... అల్లర్లకు పాల్పడితే ఇక ఉపేక్షించను
- -మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి, కలంకౌంటర్ :** 'ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నాం. నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీల్లో ఈ పథకం కీలకమైంది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు తల్లికి వందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేస్తాం. తల్లికి వందనం పథకం.. అమ్మఒడి పథకానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చారు... మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వం కంటే 24,65,199 మందికి అదనంగా పథకం వర్తింపచేశాం. గత ప్రభుత్వం రూ.5,540 కోట్లు ఇవ్వగా... మేం రూ.8,745 కోట్లు జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకున్నామని, స్కూలు అడ్మిషన్లు కాగానే వారికి కూడా డబ్బులు వేస్తామని వివరించారు. తల్లి లేని పిల్లలుంటే తండ్రి, సంరక్షులకు, అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామన్నారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో చదివే 76 వేల మందికి కూడా పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని చెప్పారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. దీనికోసం ఈ నెల 26 వరకు సమయం ఇస్తున్నామని, 30న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

**బలహీన వర్గాలకే అధిక లబ్ధి ..** '67.27 లక్షల మంది విద్యార్థుల్లో 29.82 లక్షల మంది బీసీలు, 11.76 లక్షల మంది ఎస్సీలు, 4.26 లక్షల మంది ఎస్టీలు, 66.50 వేల మంది మైనార్టీలు, 8.44 లక్షల మంది ఈడబ్ల్యూసీ విద్యార్థులు ఉన్నారు. జనాభా సమతుల్యతలో భాగంగా ఇదొక ముందడుగు. ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్న విద్యార్థులు 18,55,760 మంది, ఒక కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉన్న విద్యార్థులు 29,10,644 మంది ఉన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు బిడ్డలు ఉన్న విద్యార్థులు 6,32,052 మంది ఉన్నారు. నలుగురు పిల్లలున్న తల్లులు 80,212 మంది ఉన్నారు. దక్షిణ భారతదేశమంతా జనాభా తగ్గుతోంది. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువుంటే పోటీకి అనర్హులుగా చేయాల్సి వస్తుంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు..** 'అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏకు రెండు కళ్ల లాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని ఎలా బాగు చేస్తారని ఎంతోమంది అడిగారు. కష్టాలు వచ్చినప్పుడు కాడి పడేయడం కాదని అందరికీ స్పష్టంగా చెప్పాను.

**ఈ నెల 20న అన్నదాత సుఖీభవ..** 'అన్నదాతా సుఖీభవ కింద రైతులకు ఏడాదిలో కేంద్రం ఇచ్చే ఆరు వేలతో కలిపి మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు ఖాతాల్లో వేస్తాం. ఈ పథకం కూడా ఈనెల 20న అమలు చేస్తాం. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. వాళ్లకు మాకు వ్యత్యాసం రూ.6,500. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో లక్షా 29 వేల 178 మందికి రూ.259 కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం లక్షా 9వేల 231 మందికి రూ.109 కోట్లే ఇచ్చింది. మన ప్రభుత్వం 19 వేల 947 మందికి అదనంగా ఇచ్చి రూ.150 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. పింఛన్ల కింద గత పాలకులు ఏడాదికి రూ.21,631 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.34 వేల కోట్లు ఇచ్చింది. రూ.12,370 కోట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం. బటన్ నొక్కామని గొప్పలు చెప్పిన వారికి మేం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్థం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛను ఎలా ఇస్తారని విమర్శించారు. ఒకటో తేదీనే గౌరవప్రదంగా ఇంటికెళ్లి పింఛను అందిస్తున్నాము. దేశంలో ఎక్కడైనా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ ఇస్తున్నారా?

**సుపరిపాలనలో మొదటి అడుగు..** 'గత ఐదేళ్లూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. అభివృద్ధి జాడ లేదు. మద్య నిషేధం గురించి మాట్లాడేవారు ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. తహసీల్దార్ కార్యాలయాలు సైతం తాకట్టు పెట్టారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు. రిటైర్డ్ ఉద్యగులకు సరిగా పెన్షన్లు ఇవ్వలేదు. అవన్నీ మా ప్రభుత్వం పరిష్కరించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు అందించాం. 21 ఆలయాల్లో నిత్యాన్నదానానికి శ్రీకారం చుడుతున్నాం. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ఇప్పటికే రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటి ద్వారా 8.50 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. లోకేష్ చైర్మన్‌గా ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ కార్యక్రమానికి వర్కవుట్ చేస్తున్నారు. నిరుద్యోగభృతి పథకం అమలుపైనా కసరత్తు చేస్తున్నాం. ఆడబిడ్డ నిధి పథకానికి పీ4కు లింక్ చేస్తాం. ఇబ్బందుల్ని అధిగమనిస్తున్నాం. రోజులో ఒక గంటపాటైనా ఆర్థికశాఖపై సమీక్షిస్తున్నాను. పేదల్లో అత్యంత నిరుపేదలున్నారు. ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం నిర్మూలిస్తాం. ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు.. ఇక ఉపేక్షించను..** 'ప్రజా భద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశం చేసింది చాలక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక రాక్షసుల మాదిరి రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నారు. దేవతల

- 2లో



# అహ్మదాబాద్ లో విమాన ప్రమాదం



**అహ్మదాబాద్,కలంకౌంటర్ :** గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొన్ని సెకన్లకే లండన్‌కు వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం నివాస ప్రాంతంలో కూలిపోయింది. ఆ విమానంలో 10 మంది సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించి ఉంటారని భావిస్తున్నారు. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం (AI171) టేకాఫ్ అయిన వెంటనే వేగంగా కిందకు వస్తూ కనిపించింది. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని మేఘానీ నగర్ ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో నల్లటి పొగ మేఘంలా పైకి లేచింది.

**విమానంలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారంటే?** ఎయిరిండియా ప్రకారం.. అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్‌కు వెళు_ న్న విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీష్ వారు, ఒక కెనడియన్, ఏడుగురు పోర్చుగీస్ పౌరులు ఉన్నారు. ప్రమాదంలో మరణించిన లేదా గాయపడిన వారి సంఖ్యపై ఇంకా అధికారిక అంచనా వేయబడలేదు. మేఘానీ నగర్‌కు చెందిన కొంత మంది కూడా మృతుల్లో ఉండవచ్చని భావిస్తున్నారు. గాయపడిన చాలా మందిని నగరంలోని సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు ఒక అధికారి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ హెూంమంత్రి అమిత్ షా, పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి అహ్మదాబాద్‌కు వెళ్లి ప్రమాదంలో బాధిత ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ..** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం (జూన్ 12) ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద

- 4లో







# అన్నా క్యాంటీన్లలో నిర్దిష్ట సమయంలో నాణ్యమైన ఆహారం అందించండి - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** అన్నా క్యాంటీన్లలో ఒక నిర్దిష్టమైన సమయంలో నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని ఎమ్మార్ పల్లి లోని అన్నా క్యాంటీన్, రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద ప్రజల నుండి వచ్చిన సమస్యలను, జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లలో ఒక నిర్దిష్ట సమయంలో ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. చెత్తను రోడ్లపైన, కాలువల్లో వేయవద్దని ప్రజలకు సూచించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# అనసూయమ్మకు నివాళులు



**ఖమ్మం,కలంకౌంటర్ :** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు మిన్నమూరు వెంకట సుబ్బారావు లు ఖమ్మం నగర ఆర్యవైశ్య ప్రముఖులు కటకం హనుమంతరావు ,గిరి ప్రసాద్ గృహానికి వెళ్లి మాతృ మూర్తి అనసూయమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి చిత్రపటానికి నివాళి అర్పించారు.

# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల



**హైదరాబాద్,కలంకౌంటర్:** టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన తర్వాత మొదటిసారి న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టి పి సి సి అధ్యక్షుడు , ఎం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్భగా మహేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేలా,పార్టీ పటిష్ఠతకు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప్పల శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా శ్రీ పోలేరమ్మ తిరునాళ్ల



**కామేపల్లి, కలంకౌంటర్ :** జరుగుమల్లి మండలం కామేపల్లిలో కొలువై ఉన్న ఆదిపరాశక్తి శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ల రెండు రోజు గురువారం వైభవంగా, కర్నూలు పండుగ గా జరిగింది. ఆలయాన్ని, అమ్మవారిని పూలతో కన్నులు పండుగా అలంకరించారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో బైరాగి చౌదరి అన్ని ఏర్పాట్లు చేశారు. ఒంగోలు డి.ఎస్.పి, సింగరాయకొండ సిఐ, జరుగు మల్లీ ఎస్సై ప్రత్యేక పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. మెడికల్ సిబ్బంది క్యాంప్ ఏర్పాటు చేశారు. అమ్మవారి భక్తులు ఐదు ప్రజలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గొట్టిపాటి కృష్ణ ధనలక్ష్మి దంపతులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. వేలాదిగా వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంతం కిక్కిరిసింది. కామేపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# 67 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం'

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శిస్తారా.? పొదిలికి గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా.? ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు. 'సమస్యలను అధిగమనించేందుకు మేము ప్రయత్నిస్తుంటే రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్య సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి అండగా ఉంటున్నారు. ఇలాంటి వారికి మద్దతిస్తున్న నీకు ప్రజలెందుకు నీకు మద్దతివ్వాలి. పొగాకు క్వింటాకు రూ. 12 వేలు ధర ఇస్తున్నాం. బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. దేవతల రాజధాని అమరావతి వేశ్యల నగరమా? ఎంత కొవ్వెక్కితే ఇలాంటి మాటలు వస్తాయి.? అమరావతిపై చేసిన మురికి వ్యాఖ్యలను పక్కదారి పట్టించేందుకే పొదిలి వెళ్లి గొడవలు చేశారు. అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడను. రౌడీయిజం చేసి పెత్తనం చేయాలంటే ఆటలు సాగనివ్వను. ఇప్పటివరకూ నా మంచితనం చూశారు. ఇకపై ఉపేక్షించను' అని సీఎం చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.



# మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి

– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ





**కాకినాడ,కలంకౌంటర్ :** బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశరరావు అధ్యక్షతన కాకినాడ పైడా చలమయ్య కళ్యమండపం లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మోడి ప్రభుత్వ పథకాల జాబితా: బేటీ బచావో–బేటీ పఢావో, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, స్మార్ట్ సిటీ , మేక్ ఇన్ ఇండియా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (PMAY) – ప్రధాన మంత్రి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన – ప్రధాన మంత్రి ఫసల్ బీమా –జల్ జీవన్ యోజన – యోజనవంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం లో ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో వక్త గా వెంగమాంబ శ్రీనివాస్, జోనల్ ఇంచార్జిలు పొట్లూరి రామ్ మోహన్ , సలగ్రామ లక్ష్మి ప్రసన్న కాకినాడ జిల్లా బీజేపీ ఇంచార్జి రావూరి సుధా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు ,బీజేపీ సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్ , యేనిమిరెడ్డి మాలకొండయ్య , యార్లగడ్డ రామ్ కుమార్, గండి కొండలరావు, తుమ్మల పద్మజ, పైడా వెంకటనారాయణ, దాట్ల సూర్యనారాయణ రాజు, మట్ట మంగరాజు, విశ్వనాద్ పల్లి శ్రీనివాస్ రాజు, ఉమ్మ మహేశ్వరీ,గట్టి సత్యనారాయణ, కొక్కిలగడ్డ గంగరాజు, చోడిశెట్టి రమేష్, జ్యోతుల రాజేష్, కుండల సాయి, గిసాల శ్రీనివాస్, పీవీన్ రవీంద్ర, కామర్స్ చిరంజీవి, గోపాలకృష్ణ, సాహితీ వర్మ, కామినేని జయశ్రీ, కళ్ల ధనరాజు, వరలబాబు శ్రీవాస్తవాయ, తుమ్మలపల్లి నాని, పాపారావు, మొసలిగంటి సురేష్, గౌతు చిన్న, హరీరామ్ ప్రసాద్, సాధనని, అప్పాజీ, భార్గవ్, గంటసాల గోవింద్, రాము, బాబీ, రాజు, రాజ్ కుమార్, చెక్క రమేష్ దొడ్డి వీరేంద్ర, సత్యనారాయణ, బీజేపీ నాయుకులు , మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన స్టేషన్ అధికారికి ఘన సన్మానం..

**అవనిగడ్డ,కలంకౌంటర్:** బదిలీలో భాగంగా అవనిగడ్డ స్టేషన్ ఫైర్ అధికారి పిఎస్ వి వి ప్రసాద్ సింగ్ నగర్ ఫైర్ స్టేషన్ కు బదిలీ కాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఫైర్ అధికారి ఎన్ సుధాకర్ అవనిగడ్డ బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్లిన పి ఎస్ వి వి ప్రసాద్కు గురువారం ఫైర్ స్టేషన్ ఆవరణలో ఘన సన్మానం చేశారు. లీడ్ ఫైర్ మాన్ జకరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. విధి నిర్వహణలో ప్రసాదు అంకితభావంతో పనిచేశారని ఆయన చతురతకు ఎవరైనా సలాం కావాల్సిందేనని ఆయన నేర్పరితనంతో ఫైర్ స్టేషన్ ఆవరణను అభివృద్ధి చేసి సిబ్బందితో ఒక అధికారి అని లేకుండా కలిసిమెలిసి ఉండేవారు అన్నారు అదేవిధంగా బండి మరమ్మతు ల నిమిత్తం అవనిగడ్డ డిపో గ్యారేజ్ కి వచ్చిన సమయంలో గ్యారేజ్ సిబ్బందితో కూడా సోదర భావంతో గౌరవం మర్యాదలతో మెలిగేవారు అన్నారు. 33 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఎందరో మన్ననలు పొందారున్నారు. నూతనంగా వచ్చిన ఫైర్ అధికారి ఎన్ సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల ప్రసాద్ అనారోగ్యానికి గురైన సమయంలో ఆయన జీవిత భాగస్వామి ఎంతో ధైర్యంగా ఉండి 24 గంటలు వేమటే ఉండి వైద్య సేవలతో పాటు ఆమె ఎన్నో సేవలు అందించింది అన్నారు. ఆమె ధైర్యం



చెప్పుకోవలసిన విషయం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన సుధాకర్ను ముఖ్యఅతిథిగా వచ్చిన డిపో మేనేజర్ ను బదిలీపై వెళ్తున్న ప్రసాద్ దంపతులకు వీడ్కోలు చెబుతూ పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ సిబ్బంది గ్రామ ప్రముఖులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# తెదేపా శ్రేణులలో ఉత్సాహం ఉరకలెత్తింది

- పట్టణం "పచ్చ" బడింది







**కందుకూరు,కలంకౌంటర్ :** మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది తెదేపా నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెదేపా కార్యాలయం నుండి ఎన్టీఆర్ కూడలి వరకుగురువారం ఉదయం తెదేపా జెండాలు చేబూని భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తల కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య మతాబులను పేల్చారు. జిందాబాద్... తెలుగుదేశం. వర్ధిల్లాలి! అనే నినాదాలతో పట్టణం మారు మ్రోగిందిలి. ప్రత్యేకించి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయ చిహ్నాలను చూపిస్తూ తెదేపా జండాలను ఊపుతూ అయ్యన్నార్ జిందాబాద్ అనే నినాదాలు చేస్తూ, కదం తొక్కుతూ, పదం పాడుతూ ముందుకు సాగారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా వారు ఉత్సాహంగా.. ఉత్తేజంగా, ర్యాలీలో పాల్గొనడం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్దకు చేరుకున్న భారీ విజయోత్సవ ర్యాలీ, డాక్టర్ ఎన్టీఆర్ విగ్రహం నకు పూలమాలలు సమర్పించిన అనంతరం, కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు ప్రసంగిస్తూ. అయ్యన్నార్ అభివృద్ధి ప్రధాతని, ఫ్రెండ్లీ ఎమ్మెల్యే అని, కేవలం ఒక ఏడాదిలోనే రూ. 100. కోట్లకు పైగా నిధులు రాబట్టి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఐ ఎన్ ఆర్ కు దక్కుతుందని వారు కితాబిచ్చారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి ..సంక్షేమం కోసమే పాటుపడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పై పలువురు వక్తలు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఎమ్మెల్యేని స్వపక్షం వారు విమర్శిస్తున్నారని, ఇది సబబు కాదని, విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కి సహకరించాలని, వలేటివారిపాలెం తెదేపా మండల అధ్యక్షుడు ఉన్నవ0 లక్ష్మీనరసింహం హితవు పలికారు. అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కందుకూరు తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పూర్వ పట్టణ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు,ఉప్పుటూరి శ్రీనివాసరావు, సిహెచ్ కొండయ్య, చిలకపాటి మధు, జి.మోషే, జనిగర్ల నాగరాజు, బెజవాడ ప్రసాద్, రఫీ, మాదాల మాల్యాద్రి, జనసేన పార్టీ నాయకులు కె.శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, కంద్రా మాల్యాద్రి, సుధాకర్, చనమాల శ్రీధర్ ,మూస, తానికొండ శ్రీనివాసరావు, పులి నాగరాజు, చక్కవెంకట కేశవరావు, ముసలయ్య, పిడికిటి రఘు, సిహెచ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడి పారిపోయే వ్యక్తిని కాదు: పేర్ని నాని



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నకిలీ పట్టాల కేసులో న్యాయ విచారణకు తాను సిద్ధమని మాజీమంత్రి పేర్ని నాని అన్నారు. ఈ కేసులో నానిని అరెస్ట్ చేస్తారని జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో గురువారం ఆయన కార్య కర్తలతో సమావేశమయ్యారు. తానెప్పుడూ తప్పు చేయలేదని, అవినీతికి పాల్పడాల్సిన అవసరం తనకు లేదని నాని స్పష్టం చేశారు. నాడు రేషన్ బియ్యం కేసులో తన భార్యని కాపాడుకోవడం కోసం గడప దాటానని, ఇప్పుడు పారిపోవల్సిన అవసరం లేదని, బందరులోనే ఉంటానన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యుడిగా - కర్లపాటి



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు ను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఉండే నిర్వహణ కమిటీలో తనని ఎన్నుకున్న రెడ్ క్రాస్ జీవిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ కమిటీకి చైర్మన్, వైస్ ఛైర్మన్లుగా డాక్టర్ జి.సమరం, డాక్టర్ జోషి వ్యవహరించనున్నట్లు ఆయన విలేఖరులకు తెలిపారు. జిల్లాలో ఉన్న సబ్ బ్రాంచీల అభివృద్ధి బాధ్యతను కలెక్టర్ తనకి అప్పజెప్పినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీల్ కుమార్, ప్రముఖ అడ్వకేట్ సామినేని రాము, డాక్టర్ మదన్మోహన్, కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్,డాక్టర్ నకరికంటి జనార్ధన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గవరపు రాజా, చిన సత్యంబాబు తదితర ప్రముఖులు కర్లపాటిని అభినందించారు.

# విమాన ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన మాజీ మంత్రి శిద్దా



**ఒంగోలు,కలంకౌంటర్ :** అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు. విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం ప్రకటి స్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు శిద్దా తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవ రావు ఒక ప్రకటన లో తెలిపారు.



**భీమవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన చినిమిల్లి వెంకటరాయుడు.**

–భీమవరం,కలంకౌంటర్:

# మేధావుల సదస్సులో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర



**పిట్టలవాని పాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం లో భారతదేశ అభివృద్ధి మరియు ఆపరేషన్ సింధూర్ పై బీజేపీ వారి ఆధ్వర్యం లో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి గారి సమక్షంలో జరిగిన మేధావుల సదస్సులో పాల్గొని ఆపరేషన్ సింధూర్ యొక్క విశిష్టతను మరియు భారతదేశ రక్షణ రంగం యొక్క గొప్పతనాన్ని గురించి వివరించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజి సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకార చర్య గా ఇద్దరు మహిళా సైనికాధికారుల చేత చావుదెబ్బ కొట్టించిన ఘనత భారత దేశ ప్రధాని మోడీ గారిది అని కొనియాడారు. జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 నీ తొలగించటం సాహసోపేతమైన నిర్ణయం అని తెలియ జేశారు. భారతదేశ రక్షణ రంగానికి అవసరం అయినటువంటి ఆయుధాలను స్వయంగా తయారు చేసుకునే స్థాయికి భారతదేశాన్ని మేక్ ఇన్ ఇండియా అనే నినాదం ద్వారా తీసుకెళ్ళిన ప్రధాని మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. కరోనా సమయంలో పౌరుల ఆరోగ్య రక్షణ, స్వచ్ఛ భారత్ , పేదలకు ఉచిత గ్యాస్ లాంటి అనేక మంచి కార్యక్రమాలు మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించటం కూడా అభినందనీయం అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కొనియాడారు. భారతదేశానికి మంచి చేసే ప్రధానులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి భారతీయునికి ఉంది అని తెలియ జేశారు. సభకు అధ్యక్షత వహించిన బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు బంగారు బాబు మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి లతో సహ ప్రముఖులు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర తో పాటు పలువురు ప్రముఖులను దుశ్శాలువాలతో సన్మానించారు. బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విన్నకోట సత్య ప్రసాద్ తో పాటు పలువురు ప్రముఖులు ప్రసంగించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి సభను ముగించారు. కార్యక్రమంలో బిజెపి ప్రముఖులు బాబు నాగేంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణా రెడ్డి, మహిళా నాయకులు, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ %జప్రజ% కృష్ణా రావు, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మధర రావు, పసుపులేటే ప్రసాద్, వెంకట కృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు మొదలగు మాజీ సైనికులు, పలువురు మేధావులు పాల్గొన్నారు.





**కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.**

–నరసరావు పేట,కలంకౌంటర్ :

# బందీ అవుతున్న బాల్యం .. బడికెళ్తున్న బాల్యం

**అవనిగడ్డ ,కలంకౌంటర్ :** చిన్నారులు బాల్య వయసులోనే బంది లు అవుతున్నారు. ఓ బాల్యం చదువు కోసం బడికి రిక్షాలో వెళుతుంటే మరో బాల్యం వారసత్వ పేదరికం అనుభవిస్తూ బందీలు అవుతున్నారు. ప్రతి ఒక్కరూ చదువుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అంటూ ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం ఆర్డర్స్ వేస్తూ ఉంటుంది అది క్షేత్రస్థాయిలో మాత్రం కనుమేరలో కనిపించడం లేదు. మండల స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అధికారాలు ఇచ్చి బందీ అవుతున్న బాల్యాన్ని విముక్తులను చేయాలని మేధావులు కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఒక దంపుడు ఉపన్యాసాలు మాత్రం చెబుతారు కానీ ఆచరణలో అమలు అవుతున్నాయో లేదో కూడా చూడని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ ప్రభుత్వం వస్తే ఉన్న పథకాలు అమలవుతాయి బందీగా మారుతున్న బాల్యం కూడా చదువుల తల్లి వడిలో ఉంటారని ఆశించిన మేధావులకు మచ్చుకైనా కనిపించడం లేదు మేధావులు అంచనాలు ఆశలుగానే మిగిలిపోతున్నాయి. ఉదాహరణకు దీక్ష తొక్కే కార్మికుల సంతానం కూడా రిక్షా తొక్కుతూ కాగితాలు ఏరే సంతానం కూడా చిత్తు కాగితాలను ఏరుకుంటూ యానాది కుటుంబం వారి పిల్లలు పంట. మురుగు కాలవలోని చాపలు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారు ఎంత జరుగుతున్న అధికార పక్ష నేతలు కంటితో చూస్తున్నారు కానీ ఏమీ మాట్లాడలేని పరిస్థితి వారసత్వ పేదరికాన్ని బండిలో వేసుకొని రిక్షా లాగుతున్నారు. బజారున అంతో ఇంతో ఎంతో కొంత చదువు చెప్పేవారే కరువయ్యారు వీరికి జ్ఞానార్జన అవకాశమే లేదు ఈ స్వతంత్ర భారత అవనిలో పేదరిక నిర్మూలనకు రచించిన పథకాలు ఏవి వీరికి చేరడం లేదు. పేదల ముంగిళ్ళకు సమ హక్కులు సమభావం సకల సంపదల భాగమంతా విద్య ఏనా తన మేధస్సును ఆయుష్ గా చేసి భావి భారత భాగ్యానికి నా జ్ఞాన తరవున ఇవ్వాల్సిన బాల బాలికలు మోస్తున్న బతుకు భారాన్ని తన భుజాలపైనే ఉన్నది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వీరికి పూర్తిస్థాయిలో అందుతున్నాయో లేదో ప్రభుత్వాలు ఒక్కసారి పునర్ ఆలోచన చేసి ప్రతి ఒక్కరూ చదువుకునేలా ఆలోచించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మేధావి వర్గం కోరుకుంటుంది వారసత్వ రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి



కోసం ఎవరైతే పోటీపడతారు అప్పుడే వారసత్వ పేదరికం ని బండిలో నుండి బడిలోకి తీసుకెళ్లడం సాధ్యం అవుతుంది. ప్రపంచ బాల కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ బాల్యంలో బండి లాగే వారిని బడిలో చేర్చి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవా సందర్భంగా ఎవరి స్థాయిలో వారు పనిచేస్తే బాల కార్మిక వ్యతిరేక దినోత్సవానికి ఎవరి వంతు వారు సహాయం చేసినట్లే అవుతుంది. నేడు బాలల హక్కు లు అందని ద్రాక్షగా మారుతున్నాయి బాల కార్మికుల భవిష్యత్తు అవుతుంది . దిక్కు మొక్కు లేని పిల్లలు తమ జీవితం కోసం బతుకు కోసం బాల కార్మికులుగా మారుతున్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకుంటున్న యాజమాన్యం పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని బాల కార్మికులను లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవసరం అయితే నూతన జీవో లు విడుదల చేసి బాల కార్మిక వ్యవస్థ ప్రచార ఆర్భాటం లా కాకుండా బాల కార్మికులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటే బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సాధ్యం అవుతుంది.,

# వసతి గృహాలకు నూతన శోభ

**-రూ.2,64,98,000లతో 18 వసతి గృహాల అభివృద్ధి**

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నియోజకవర్గంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ ట్రస్ట్ నిధులు రూ. 2,64,98,000లతో పద్దెనిమిది వసతి గృహాలు అభివృద్ధి చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన అవనిగడ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - ఏ.పీ. ఈ. డబ్ల్యూ. ఐ. డీసీ పర్యవేక్షణలో రూ. రెండు కోట్ల 64 లక్షల 98 వేలతో నియోజకవర్గంలో పద్దెనిమిది ఎస్సీ, బీసీ బాలుర, బాలికల వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలకు పూర్తి స్థాయిలో మరమత్తులు చేయించి, పెయింటింగ్ వేయించినట్లు తెలిపారు. వసతి గృహాల మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించి, వంటగదులన్నీ ఆధునీకరించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల భోజనం చేసేందుకు, చదువుకునేందుకు అనువుగా అదనపు గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ -1 మరమ్మత్తులు రూ. 11 లక్షలు, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ - 2 మరమ్మత్తులు రూ. 12.50 లక్షలు, సోషల్ వెల్ఫేర్ గరల్స్ హాస్టల్ మరమ్మత్తులు రూ. 13.65 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కోడూరు సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరమ్మత్తులు రూ. 13.50 లక్షలు, మోపిదేవి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరమ్మత్తులు రూ. 33.40 లక్షలు, నాగాయలంక సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరమ్మతులకు రూ. 7.60 లక్షలు, చల్లపల్లి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరమ్మతులకు రూ. 13.78 లక్షలు, అవనిగడ్డ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ మరమ్మతులకు రూ. 14.35 లక్షలు, శ్రీకాకుళం సోషల్ వెల్ఫేర్ గరల్స్ హాస్టల్ మరమ్మతులకు రూ. 7.20



లక్షలు, మోపిదేవి బీసీ ఆశ్రమ పాఠశాల మరమ్మత్తులకు రూ. 19.80 లక్షలు, అవనిగడ్డ బీసీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 13.75 లక్షలు మంజూరైనట్లు వివరించారు. కోడూరు బీసీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 19.50 లక్షలు, ఎదురుమొండి బీసీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 11.40 లక్షలు, సొర్లగొంది బీసీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 11.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. చల్లపల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 18.90 లక్షలు, అవనిగడ్డ బీసీ గరల్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 14.75 లక్షలు, నాగాయలంక బీసీ గరల్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 15.50 లక్షలు, తలగడదీవి బీసీ గరల్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ. 12.90 లక్షలు మంజూరైనట్లు వివరించారు.

# గంజాయి అక్రమ వ్యాపారంతో సంపాదించిన ఆస్తులు సీజ్

**● జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ● గంజాయి వ్యాపారి పతి ఖిల అలియాస్ గురుకు చెందిన రూ.42.70 లక్షల విలువైన ఆస్తులను ఫ్రీజ్**

**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితుడిగా అరెస్టుకాబడిన గంజాయి వ్యాపారి అయిన ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతి ఖిల అలియాస్ గురు (32 సం.లు)కు చెందిన రూ. 42,70,000/- ల విలువైన స్థిర, చరాస్తులను అటాచ్ చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతిఖిల అలియాస్ గురు (32 సం.లు) ఆదేశాలతో ఇద్దరు వ్యక్తులు 200కిలోల గంజాయిని అక్టోబరు 6, 2024న తరలిస్తూ ఎస్.కోట పట్టణం పందిరప్పన్న



జంక్షన్ వద్ద ఎస్.కోట పోలీసులకు పట్టుబడ్డారన్నారు. పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు గంజాయి అక్రమ రవాణకు కారకులైన ప్రధాన నిందితుడిగా పతి ఖిల అలియాస్ గురును ఎస్.కోట పోలీసులు గుర్తించి, అతడిని అక్టోబరు 10, 2024న అరెస్టు చేసి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు రిమాండు నిమిత్తం తరలించారన్నారు. విచారణలో నిందితుడు పతి ఖిల అలియాస్ గురు గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి అక్రమ రవాణ చేస్తూ, వివిధ ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నట్లు, వచ్చిన అక్రమ సంపాదనతో రూ. 42,70,000/- ల విలువైన స్థిర, చరాస్థులను సంపాదించినట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటీవల ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణను నియంత్రించుటలో భాగంగా గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయించి, ఉత్తర్వులు జారీ చేయడంతో, చర్యలకు ఉపక్రమించామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఇచ్చిన ఆదేశాలతో ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి ఈ కేసులో మరింత లోతైన విచారణ చేపట్టి, నిందితుడు పతి ఖిల అలియాస్ గురు కోరాపుట్ జిల్లా సోబాపుట్లో రూ. 40 లక్షల విలువైన 10 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించినట్లుగా గుర్తించామన్నారు. అదే విధంగా రూ. 1.50 లక్షల విలువైన ఎపి 31 టిజి 4002 నంబరు గల ఆటో మరియు రూ. 1.20 లక్షల విలువైన ఒడి 10వి 6297 నంబరు గల టివిఎస్ అపాచె మోటారు సైకిలును కొనుగోలు చేసినట్లుగా గుర్తించామన్నారు. అంతేకాకుండా, సునాబెడలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతకు ఏప్రిల్ 21, 2023న రూ. 38,28,816/ల నగదు జమయినట్లుగా గుర్తించామన్నారు. ఇవికాకుండా గంజాయి వ్యాపారుల నుండి పతి ఖిల అలియాస్ గురు బ్యాంకు ఖాతాకు పలుమార్లు రూ. 6.87 లక్షల నగదు జమ అయినట్లు, నగదు బదిలీ చేసిన వ్యక్తులు కూడా గంజాయి వ్యాపారాలు సాగిస్తూ, పోలీసులకు పట్టుబడిన వారేనని, వారిపై కూడా రాజస్థాన్, మహారాష్ట్ర, అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి అక్రమ రవాణ కేసులు ఉన్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. నిందితుడు పతి ఖిల అలియాస్ గురు (32 సం.లు) గంజాయి అక్రమ రవాణను లాభసాటి వ్యాపారంగా భావించి, గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్నట్లుగా గుర్తించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ ఉందల్, అదనపు ఎస్పీ పి. సౌమ్యలత ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, పలు రికార్డులను, డాక్యుమెంట్లును తనిఖీ చేసి, నిందితుడు పతి ఖిల అలియాస్ గురు గత కొన్ని సంవత్సరాల్లో ఇంటిని నిర్మించి, ఆటో, మోటారు సైకిలును కొనుగోలు చేసినట్లు, సంపాదించిన అక్రమ ఆస్తుల విలువ రూ. 42.70 లక్షలు ఉంటుందని, నిందితుడి అక్రమ ఆస్తులను ఎవరికీ విక్రయించకుండా చట్ట పరిధిలో ఫ్రీజ్ చేసినట్లుగా నోటీసులు కూడా జారీ చేసామన్నారు. ఫ్రీజ్ చేసిన ఆస్తులు కోలకతాలోని కాంపింటెంట్ అథారిటీ పరిధిలోకి వెళ్ళిపోయినట్లు, సదరు ఆస్తులను ఎవరి కొనుగోలు చేసినా, చెల్లనేరమని, ప్రజలు గమనించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పని చేసిన అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి, పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# అభివృద్ధి సంక్షేమ రంగాల్లో ప్రగతి సాధిస్తున్నాం

**● టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా "సుపరిపాలనలో తొలి అడుగు" వేడుకలు**

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ రంగాల్లో కీలక ప్రగతి సాధిస్తున్నామని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. గురువారం వెంకటరమణ పెట్రోల్ బంకు వద్ద ఉన్న అవనిగడ్డలోని టీడీపీ మండల కార్యాలయంలో "సుపరిపాలనలో తొలి అడుగు" వేడుకల సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతల సంబరాలు అవనిగడ్డలో ఘనంగా జరిగాయి. టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో కూటమి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మెగా డీఎస్సీ అమలు చేసిందన్నారు. ఇచ్చిన హామీ





ప్రకారం మొదటి నెల నుంచే పింఛన్లు పెంచి అమలు చేస్తూ దేశంలోనే అత్యధిక నిధులు పింఛన్లకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం తమదేనన్నారు. పేదల కోసం అన్నా క్యాంటిన్లు పునః ప్రారంభించినట్లు తెలిపారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ. ఇరవై వేల చొప్పున మత్స్యకార భరోసా అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద పేద మహిళలకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం అందించే కార్యక్రమం ప్రారంభించిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు సాగు అనుకూల పరిస్థితి కల్పించేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి అభిమాని పసుపులేటి కృష్ణ లాల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టగా పలువురు కృష్ణలాల్కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, విశ్వనాథుని మురళీమోహన్, చందన నరసింహారావు, బచ్చు రఘునాథ ప్రసాద్, మండలి వెంకటేశ్వరరావు, చెన్ను రాంబాబు, చెన్ను బాబూరావు, ఉద్దండి రామకృష్ణ, రేపల్లె పిచ్చేశ్వరరావు, ధారావత్ శ్రీను, లుక్కా వెంకట పిచ్చియ్య, కొట్టె విజయ్, మురాద్ బేగ్, విజయ్ కుమార్, కొండవీటి పాండురంగారావు, పుల్లగోరు రాజేంద్రరావు, యలవర్తి చిన్నా, గరికపాటి హరి, తుంగల ఆంజనేయులు, గుగ్గిలం శ్యాంకుమార్, అడపా వెంకటేశ్వరరావు, అవనిగడ్డ చంటి, గుడివాక శివరావు, లింగం బాబూరావు, కొతవరపు వెంకటేశ్వరరావు, దోవారి ప్రభాకర్, పసుపులేటి కృష్ణలాల్, కలపాల వెంకటేశ్వరరావు, చెన్నురవీంద్రబాబు, దాసి దేవదర్శన్, పిరాటి రాంబాబు, యాసం వెంకటేశ్వరరావు, గుడివాక పద్మాయి, అవనిగడ్డ రవికుమార్, బచ్చు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం..

**- జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ.**



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బాల కార్మికులు లేని సమ సమాజాన్ని స్థాపించడమే మనందరి ధ్యేయమని, అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్టణం మండలంలోని కానూరుపంచాయతీలోని వన్నారు హైస్కూల్ నుంచి పెద కానూరు రామాలయం వరకు గోపు సత్యనారాయణ, క్రై సంస్థ ప్రతినిధి ఏఫ్రాఎమ్ ఆధ్వర్యంలో బాలకార్మికుల నిర్మూలన, బాల్య వివాహాలను రూపుమాపాలని ర్యాలి నిర్వహించడం జరిగింది. గోపు సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలలో చేరి చదువుకోవాలని భవ్యమైన బాల్యాన్ని దివ్యంగా మలుచుకోవాలని అన్నారు. కానీ పలుచోట్ల 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలని పనిలో పెట్టుకుంటున్నారని,ఇలా చేయడం చట్ట రీత్యా నేరమని ఆయన అన్నారు. ఆలాగే బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు, ఇది మన అందరి సమిష్టి బాధ్యత అని తెలియచేసారు. జనసేన ఇంచార్జి దివి మహేష్ , బొలిశెట్టి నాని , బొమ్మిడి పేద ఏడుకొండలు , ఈవన ఏసు. బొమ్మిడి కొండలరావు , సెక్రెటరీ వెంకటేశ్వర రావు అంగన్వాడీ కార్యకర్తలు , ఆశ వర్కర్స్ , బుక్ కీపర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. బాలకార్మికుల నిర్మూలన, బాల్య వివాహాలను అరికట్టాలని ర్యాలీ నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి..



**అవనిగడ్డ ,కలంకౌంటర్ :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ఎన్. డీ. ఏ కూటమి ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏడాది పూర్తి సందర్భంగా కేక్ కట్ చేసి కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల అరాచక పరిపాలన అంతమై ప్రజల ఆశీస్సులతో సుపరిపాలన మొదలై ఏడాది కావటంతో రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణం నెలకొందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలులోకి తెస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉప అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకే యుగంధర్, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, అన్నపరెడ్డి వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, అవనిగడ్డ, కోడూరు, చల్లపల్లి టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కోట రాంబాబు, బొందలపాటి వీరబాబు, బీజేపీ మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, గుడివాక శివాజీ, శోభిల ఏడుకొండలు, మాజీ %న%ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల లోపు పిల్లలు ఉద్యోగం చేయడం చట్టరీత్యా నేరం

**-విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం**

**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోకూరి కోటయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 12న కార్మిక సంస్థ 2002 సంవత్సరంలో నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఎం. అయ్యప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో చట్టాలపై ఉన్న అవగాహన కీలకమై




తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల సంరక్షణ నిర్బంధ విద్య ప్రభుత్వ బాధ్యతని బాలల విక్రయం విక్రయాల నేరమని ఫ్యాక్టరీలో 14 సంవత్సరాల లోపు పిల్లలను ఉద్యోగులుగా నియమించుట చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. రామారావు, కే. సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బండి రామకృష్ణకు అభినందనలు



మచిలీపట్నం,కలంకౌంటర్ : జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణను మంగినపూడి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెండు భానుమూర్తి వారి కుమారులు ప్రముఖ న్యాయవాది మనోహర్ డీసీఎంఎస్ చైర్మన్ గా బండి రామకృష్ణ ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం తాజా రాజకీయాలపై ముచ్చటించారు ఈనెల 18వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భాన్ని తెలియజేస్తూ బండి రామకృష్ణ భానుమూర్తిని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మైకెల్ కోన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



మచిలీపట్నం,కలంకౌంటర్ : మచిలీపట్నం ఉదయపు నడక మిత్ర మండలి , మహిళా విభాగం ఆధ్వర్యంలో 32వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన వారికి తాడేపల్లి యోగానంద ప్రసాద్ భార్య శ్రీదేవి . ఈ కార్యక్రమం లో అధ్యక్షులు జల్దు మురళీనాథ్ ,ట్రెజరర్ వేద లక్ష్మీనరసింహ ,వంకాయల నాగపోతారావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం..

## -ప్రారంభించిన కామరాజుపేట అంగన్వాడీ టీచర్లు







గోకవరం (తూర్పు గోదావరి జిల్లా),కలంకౌంటర్ : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ పిలుస్తోంది. అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఐశ్వర్య, గ్రామ సచివాలయం మహిళా పోలీస్ విన్నెల,పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామరాజు పేట దుర్గా కాలనీ 5వ అంగన్వాడి సెంటర్ టీచర్ మాలతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల పూర్తయి నాలుగో సంవత్సరంలో అడుగు పెడుతున్న పిల్లలందరిని అంగన్వాడి సెంటర్లో జాయిన్ చేయవలసిందిగా పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామ సచివాలయం అధికారులు చేతుల మీదగా అంగన్వాడి సెంటర్లో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లకి, మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించవలసిందిగా పిల్లల తల్లిదండ్రులను అంగన్వాడి టీచర్ మాలతి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం.వీరలక్ష్మి,డి. శ్రీదేవి, కే.సుబ్బలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, కే.లక్ష్మి కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ లో విమాన ప్రమాదం







(మొదటిపేజీ తరువాయి)

వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలను అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. నగరంలోని మేఘాణి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో సుమారు 290 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం దాదాపు 300 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం కలది. లండన్‌కు సుదూర ప్రయాణం కావడంతో విమానంలో పూర్తిస్థాయిలో ఇంధనం నింపి ఉంది. ఈ కారణంగానే, విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. దట్టమైన పొగలు, మంటల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

**అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు..** విమాన ప్రమాదంలో పెద్దసంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయం

**అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..** అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం %-% టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇది.

**బ్రిటీష్ ప్రధాని సంతాప సందేశం..** ఇంతలో, అహ్మదాబాద్‌లో జరిగిన ఈ విమాన ప్రమాదం గురించి ప్రపంచం నలుమూలల నుండి సంతాప సందేశాలు వస్తున్నాయి. వీరిలో అనేక మంది దేశాధినేతలు, రాయబార కార్యాలయాలు, దౌత్యవేత్తలు, ప్రముఖులు ఉన్నారు. లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంపై బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ సంతాపం తెలిపారు. విమానంలో మొత్తం 242 మంది ఉన్నారు, వీరిలో 53 మంది బ్రిటిష్ పౌరులు ఉన్నారు. "భారతదేశంలోని అహ్మదాబాద్ నగరంలో చాలా మంది బ్రిటిష్ పౌరులు కూలిపోతున్న విమానం లండన్‌కు వస్తున్న దృశ్యం చాలా భయంకరంగా ఉంది" అని స్టోర్మర్ ఒక ప్రకటనలో తెలిపారు. "క్షణక్షణం నాకు సమాచారం అందుతోంది. ఈ విచారకరమైన సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.

**రిషి సునాక్ ట్వీట్..** యూకే మాజీ ప్రధాని రిషి సునాక్ కూడా ట్వీట్ చేశారు. "ఎయిర్ ఇండియా విషాద వార్తతో నేను, అక్షత బాధపడ్డాము. మా రెండు దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంది. ఈరోజు తమ ప్రియమైన వారిని కోల్పోయిన బ్రిటిష్, భారతీయ కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి. వారి కోసం ప్రార్థనలు చేస్తున్నాం" అని ట్వీట్ చేశారు. బ్రిటిష్ విదేశాంగ మంత్రి కూడా విచారం వ్యక్తం చేశారు. బ్రిటిష్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ సోషల్ మీడియాలో బాధిత ప్రజలకు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలోని అహ్మదాబాద్‌లో జరిగిన వినాశకరమైన విమాన ప్రమాద వార్త విని చాలా బాధగా ఉంది. బాధిత ప్రజలందరికీ నా సంతాపం తెలియజేస్తున్నాను. వాస్తవాలను త్వరగా నిర్ధారించడానికి, సహాయం అందించడానికి యూకే భారతదేశంలోని స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది" అని ఆయన అన్నారు.

**ఎమర్జెన్సీ నంబర్‌ను విడుదల చేసిన యూకే ఎఫ్సీడీవో కార్యాలయం..** వాస్తవాలను త్వరగా నిర్ధారించడానికి, ప్రమాద బాధితులకు సహాయం అందించడానికి భారత్‌లోని స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు యూకే విదేశాంగ, కామన్వెల్త్, అభివృద్ధి కార్యాలయం(%ఖీజణూ%) వెల్లడించింది. ఈ కార్యాలయం కాన్సులర్ సహాయం కోసం సంప్రదింపుల కోసం ఎమర్జెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేసింది. "కాన్సులర్ సహాయం అవసరమైన లేదా స్నేహితులు లేదా కుటుంబ సభ్యుల గురించి ఆందోళన చెందుతున్న బ్రిటిష్ పౌరులు 020 7008 5000 కు కాల్ చేయాలి" ఎఫ్సీడీవో కార్యాలయం పేర్కొంది.

**హృదయ విదారకం: రష్యన్ రాయబారి..** భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టును పంచుకున్నారు. "అహ్మదాబాద్ నుంచి హృదయ విదారక వార్తలు వస్తున్నాయి. ఈ విషాదకరమైన పెను విపత్తుపై బాధితుల కుటుంబాలకు, ప్రియమైనవారికి, భారత ప్రజలకు, భారత ప్రభుత్వానికి నా హృదయపూర్వక సంతాపం!" ఈ పోస్టులో పేర్కొన్నారు.

**విమాన ప్రమాదంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి..** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన తనలో మాటలకందని విషాదాన్ని నింపిందన్నారు. విమాన ప్రమాదం లో మరణించిన వారి కుటుంబాలకు మంత్రి కొలుసు పార్థసారథి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా 35 మందికి పైగా మెడికల్ విద్యార్థులు అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం మరింత బాధాకరమన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపాని కి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్ బయలుదేరిన విమానం కొద్దిసేపటికే కూలిపోవడము, వైద్య కళాశాల వసతి భవనాలపై పడడం మహా విషాదానికి దారితీసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని విమానం మెడికల్ కాలేజీ భవనంపై కూలి మెడికోలు చనిపోవడం మరింత బాధను కలిగించిందన్నారు. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాననీ మంత్రి చెప్పారు.

## విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం - బండి రామకృష్ణ

మచిలీపట్నం,కలంకౌంటర్ : అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం %-% టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశ ప్రజలు భారతదేశ ప్రభుత్వం బాసటగా ఉంటారని అన్నారు.



## విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేశ తీవ్ర దిగ్భ్రాంతి

అమరావతి, కలంకౌంటర్ : అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘానీ నగర్ సమీపంలో కుప్పకూలిన ఘటన దేశవ్యాప్తంగా షాక్ కు గురిచేసింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ విమాన దుర్ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, తీవ్ర విచారానికి గురిచేసిందని తెలిపారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను. 242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం మేఘానీ నగర్ సమీపంలో కూలిపోవడం అత్యంత విషాదకరం" అని తెలిపారు. "బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విపత్తులో ప్రభావితమైన ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను. ' వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.


కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672








Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com